




# భారతదేశపు మొట్టమొదటి డిజిటల్ జనాభా గణన (ఎట్టకేలకు) ప్రారంభం కాబోతోంది

2021 జనాభా గణన ఆలస్యం కావడంతో,ఆఖరిసారిగా భారతదేశపు గణన 2011లో జరిగింది. తాజా జనాభా గణాంకాల ఆధారంగా ప్రభుత్వ విధానాలను రూపొందించడానికి కొత్త జనాభా గణన చాలా కీలకం.

ఐచ్ఛికంగా ఉన్న స్వయంచాలక గణన (self-enumeration) ద్వారా, భారత నివాసితులు గణన అధికారి ఇంటికి రావడానికి పదిహేను రోజుల ముందే తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ వేదికపై స్వయంగా నమోదు చేసుకోవచ్చు.

**దీని గురించి మీరు తెలుసుకోవలసిన ముఖ్య విషయాలు ఇవే.**

BEHAN BOX

# భారతదేశపు 2027 జనాభా గణన రెండు దశల్లో జరగబోతోంది.

## మొదటి దశ

గృహ జాబితా మరియు గృహ గణన

(ఏప్రిల్-సెప్టెంబర్ 2026)

- ప్రభుత్వం ఇళ్లు, వసతులు మరియు ఆస్తుల గురించిన సమాచారాన్ని సేకరిస్తుంది.
- గణన అధికారి మీ ఇంటిని సందర్శించడానికి 15 రోజుల ముందే మీరు వెబ్ పోర్టల్‌లో మీ సమాచారాన్ని స్వయంగా సమర్పించవచ్చు.

## రెండవ దశ

జనాభా లెక్కింపు

(ఫిబ్రవరి 2027)

- జనాభా వివరాలు, విద్య, వలసలు, సంతానోత్పత్తి వంటి అంశాలతో పాటు—మొట్టమొదటిసారిగా—కుల వివరాలను కూడా సేకరించబోతున్నారు.

మొదటి దశకు సంబంధించిన స్వయంచాలక గణన రాబోయే ఆరు నెలల పాటు విడతలవారీగా కొనసాగుతుంది.

# ఇంతకీ, స్వయంచాలక గణన అంటే ఏమిటి?

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశం నిర్వహించబోయే 8వ జనాభా గణన ప్రారంభం కాబోతోంది—మరియు మొట్టమొదటిసారిగా, వివరాలన్నీ డిజిటల్ గా నమోదు చేయబడతాయి.

స్వయంచాలక గణన పద్ధతిలో, గణన అధికారి మీ ఇంటిని సందర్శించడానికి ముందే, మీ కుటుంబ వివరాలను మీరే స్వయంగా ఒక ఆన్‌లైన్ పోర్టల్‌లో సమర్పించవచ్చు.


**ఈ స్వయంచాలక గణన అనేది ఐచ్ఛికం (అంటే మీకు కావాలంటే ఈ పద్ధతిని వినియోగించవచ్చు), ఇది జనాభా గణన ప్రక్రియను సులభతరం చేయడం కోసం ఉద్దేశించబడింది.**



# మీరు స్వయంచాలక గణన (SE) ఎలా చేసుకోవాలి?

మొదటగా, se.census.gov.in అనే వెబ్ పోర్టల్‌కి వెళ్లండి.

ఇది 16 భాషల్లో అందుబాటులో ఉంది.



# మీరు స్వయంచాలక గణన (SE) ఎలా చేసుకోవాలి?

1. తర్వాత, SE పోర్టల్‌లోకి లాగిన్ అవ్వండి
2. మీ రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతాన్ని ఎంచుకోండి, చూపించిన క్యాప్చా (captcha) ని పూరించండి.
3. పేరు మరియు మొబైల్ నెంబర్ను జోడించండి*.
4. మ్యాప్‌లో మీ నివాస ప్రాంతాన్ని గుర్తించండి.
5. కుటుంబ వివరాలను (ఇంటి నిర్మాణం, ఆస్తులు, ఇంట్లో ఉన్న వివాహిత జంటలు, త్రాగునీటి వనరులు మొదలైనవి) పూర్తి చేయండి.
6. మీ సమాచారాన్ని సమర్పించి, ఒక SE ID ని పొందండి.
7. గణన అధికారి మీ ఇంటికి వచ్చినప్పుడు వారికి ఈ SE ID ని అందించండి.

*ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్‌ను ఉపయోగించాలని ఈ పోర్టల్ సూచిస్తోంది, ప్రాధాన్యత ప్రకారం అది 'కుటుంబ పెద్ద'ది అయి ఉండటం ఉత్తమం.

# మీరు తెలుసుకోవలసిన ముఖ్యమైన తేదీలు:

## ఏప్రిల్

- అండమాన్ మరియు నికోబార్ దీవులు: ఏప్రిల్ 1-15
- NDMC మరియు ఢిల్లీ కంటోన్మెంట్ బోర్డు: ఏప్రిల్ 1-15
- గోవా, కర్ణాటక, లక్షద్వీప్, మిజోరం, ఒడిశా, సిక్కిం: ఏప్రిల్ 1-15
- గుజరాత్, దాద్రా మరియు నగర్ హవేలీ, డామన్ మరియు డయ్యు: ఏప్రిల్ 5-19
- ఉత్తరాఖండ్: ఏప్రిల్ 10-24
- మధ్యప్రదేశ్: ఏప్రిల్ 16-30
- ఆంధ్రప్రదేశ్: ఏప్రిల్ 16-30
- అరుణాచల్ ప్రదేశ్: ఏప్రిల్ 16-30
- చండీగఢ్: ఏప్రిల్ 16-30
- ఛత్తీస్‌గఢ్: ఏప్రిల్ 16-30
- హర్యానా: ఏప్రిల్ 16-30
- బీహార్: ఏప్రిల్ 17 - మే 1

ఇంకా నిర్ణయించబడలేదు: పశ్చిమ బెంగాల్

## మే

- తెలంగాణ: ఏప్రిల్ 26 - మే 10
- పంజాబ్: ఏప్రిల్ 30 - మే 14
- ఢిల్లీ MCD ప్రాంతాలు: మే 1-15
- మహారాష్ట్ర: మే 1-15
- మేఘాలయ: మే 1-15
- రాజస్థాన్: మే 1-15
- జార్ఖండ్: మే 1-15
- ఉత్తరప్రదేశ్: మే 7-21
- జమ్మూ కాశ్మీర్, లడాఖ్, పుదుచ్చేరి: మే 17 - మే 31

## జూన్

- హిమాచల్ ప్రదేశ్: జూన్ 1-15
- కేరళ: జూన్ 16-30
- నాగాలాండ్: జూన్ 16-30

## జూలై

- తమిళనాడు: జూలై 17 - జూలై 31
- త్రిపుర: జూలై 17 - జూలై 31

## ఆగస్టు

- అస్సాం: ఆగస్టు 2 - ఆగస్టు 16
- మణిపూర్: ఆగస్టు 17 - ఆగస్టు 31

# డిజిటల్ జనాభా గణన 2027: ముఖ్య అంశాలు

- సహజీవనంలో (live-in relationship) ఉన్న జంటలు "తమ బంధాన్ని ఒక స్థిరమైన బంధంగా భావిస్తే", వారిని వివాహితులుగానే లెక్కిస్తారు.

- స్వయంచాలక గణన (SE) సమయంలో ప్రతి ఇంటికి ఒక ఫోన్ నంబర్‌ను మాత్రమే ఉపయోగించాలని సూచించడమైనది. ప్రాధాన్యత ప్రకారం అది 'కుటుంబ పెద్ద'ది అయి ఉండాలి— కుటుంబ పెద్ద అంటే రోజువారీ వ్యవహారాలను పర్యవేక్షిస్తూ నిర్ణయాలు తీసుకునే వ్యక్తి; వీరు "ఏ లింగానికి చెందిన వారైనా ఉండవచ్చు.

- 1931 తర్వాత వ్యవస్థాగతంగా (సిస్టమిక్ గా) కుల గణనను చేపడుతున్న మొట్టమొదటి జనాభా గణన ఇదే.






# డిజిటల్ జనాభా గణన 2027

- ఇటువంటి డిజిటల్ జనాభా గణన డేటా గోప్యత, నిఘా, కలుపుగోలు పద్ధతి వంటి అంశాలపై ఎలాంటి ప్రభావం చూపుతుంది?
- గణన అనేది 'కుటుంబ పెద్ద' పేరు మీద జరిగినప్పుడు, మహిళల స్వయంప్రతిపత్తి, నిర్ణయాధికారంపై దాని ప్రభావం ఏమిటి?
- ప్రభుత్వానికి మరింత అధికారాన్ని ఇచ్చే సహజీవన చట్టాల వల్ల కులాంతర, క్వియర్, మతాంతర సంబంధాలపై ఎలాంటి ప్రభావం పడుతుంది?

భారతదేశంలో కుల గణన చరిత్ర గురించి, అలాగే 2027 జనాభా గణనలో ఎందుకు కుల వివక్షతో పాటు ‘కుల ఆధిపత్యాన్ని’ కూడా లెక్కించాలో స్కాలర్ త్రినా వితయతిల్‌తో మేము జరిపిన ఇంటర్వ్యూ చదవండి. పూర్తి ఇంటర్వ్యూను **behanbox.com**లో చదవండి.

Behanbox Talkies  Caste Census

## ‘Census 2027 Should Enumerate Caste Power Alongside Caste Apartheid’

**Saumya Kalia**

New Delhi | August 18, 2025





రాబోయే కొన్ని వారాలలో ఈ ప్రశ్నలను విశ్లేషించే మా ప్రయాణంలో మమ్మల్ని ఫాలో అవ్వండి.

behanbox.com
instagram.com/behanbox

**BehanBox ఫెమినిస్ట్ ఎన్నికల వార్తా విభాగంలో చేరండి: tinyurl.com/FEN-signup**

**బెహన్‌బాక్స్ ‘ఫెమినిస్ట్ ఎలక్షన్ న్యూస్‌రూమ్’ నుండి పద్మజ కొనిశెట్టి అనువదించగా, శ్రీ హర్ష దంతులూరి పరిశీలించారు**